
MRR 69 TV

అవినీతిపై అక్షర సమరం

మన అంకుశం

సంచలన సాయంకాలం దినపత్రిక



ఎడిటర్ : మచ్చా రామలింగారెడ్డి | సంపుటి : 6 | సంచిక : 108 | సోమవారం 3 ఆగస్టు 2026 | పేజీలు : 4 | వెల : 3/-





# 20 లక్షల మార్క్ దాటిన 'ఇంటింటికీ తెలుగు దేశం -2026'

- ఏపీలో ఎనిమిదో రోజుకు చేరిన 'ఇంటింటికీ తెలుగుదేశం' కార్యక్రమం
- సోమవారం ఒక్కరోజే 3 లక్షలకు పైగా కుటుంబాలను కలిసిన టీడీపీ శ్రేణులు
- రెండేళ్ల పాలన విజయాలను ప్రజలకు వివరిస్తున్న నేతలు
- క్షేత్రస్థాయిలో లభిస్తున్న ఆదరణపై నారా లోకేశ్ సంతృప్తి
- కార్యకర్తలను, నాయకులకు అభినందనలు

# ఆసుపత్రుల్లో ఆక్సిజన్ వినియోగంపై లెక్కలు తేల్చండి

- రూ.105 కోట్లతో పీఎస్ఏ ప్లాంట్లు నిర్మించినా 161 వృథా
- వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడి



**(అంకుశం, అమరావతి, ఆగస్టు 3):**

ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఆక్సిజన్ వినియోగంపై లెక్కలు తేల్చండని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ అధికారులను ఆదేశించారు. కోవిడ్--19 నేపథ్యంలో రాష్ట్రంలోని ప్రభుత్వాసుపత్రుల్లో ఆక్సిజన్ సరఫరా కోసం దాదాపు రూ.105 కోట్లతో నిర్మితమై నిరుపయోగంగా మారిన పీఎస్ఏ ( ప్రెషర్ స్వింగ్ అడ్సార్ప్షన్ ) ప్లాంట్లు, అధిక మోతాదులో ఎల్ఎంఓ (లిక్విడ్ మెడికల్ ఆక్సిజన్) కొనుగోళ్ల విషయాలపై రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ సోమవారంనాడు మంగళగిరి ఎపిఐఐసి టవర్స్‌లోని వైద్యారోగ్య శాఖ కార్యాలయంలో ఉన్నతాధికారులతో రెండు గంటలపాటు లోతుగా సమీక్షించారు. ఎల్ఎంఓ కొనుగోళ్లకు సంబంధించి, వాస్తవ డిమాండ్, సరఫరా విషయాలపై రెండు వారాల్లో సమగ్రంగా ఆడిట్ నిర్వహించి, లోపాల గుర్తింపు, సవరణ చర్యలను చేపట్టి, ఆమేరకు ఎనిమిది ప్రభుత్వాసుపత్రుల్లో రెండు నెలలపాటు అమలుపరిచి అక్టోబరు 15 లోగా సమగ్ర నివేదికను సమర్పించాలని మంత్రి ఆదేశించారు. తద్వారా ఎల్ఎంఓ డిమాండ్ మరియు సరఫరాలోని వ్యత్యాసాన్ని గుర్తించి ఆక్సిజన్ కొనుగోలు ఖర్చును వీలైనంత వరకు కొవిడ్--19 పూర్వ స్థితికి తీసుకురావాలని మంత్రి స్పష్టంచేశారు. కోవిడ్--19 తీవ్రంగా ఉన్న 2020--21, 2021--22 సంవత్సరాల్లో రూ.95.43 కోట్ల మేరకు బోధనాసుపత్రుల్లో ఏల్ఏచిఓ కొనుగోలు చేశారు. కో విడ్--19కు ముందు 2016--20 మధ్య కాలంలో (నాలుగేళ్లు) రూ.60.51 కోట్ల మేరకు వ్యయం చేశారు. కొవిడ్ అనంతరం 2022--26 మధ్య నాలుగేళ్ల కాలంలో ఎల్ఎంఓ కొనుగోలు వ్యయం రూ.180.82 కోట్లకు చేరిందని మంత్రి సమీక్షా సమావేశంలో గుర్తించారు. గత నాలుగేళ్లలో కొత్త బోధనాసుపత్రులు, కొత్త ఆసుపత్రులు ఉనికిలోకి రావడం, పడకలు పెరగడం పెరుగుదలకు కొంతమేరకు కారణమైనప్పటికీ అధికారులు వివరించిన ఆక్సిజన్ డిమాండ్, వాస్తవ సరఫరాకు మధ్య భారీ అంతరం కనిపిస్తోందని, - మిగతా2లో

## 7వ తేదీ నుంచి 'నేతన్న సేవలో'..

# పథకం అమలు

- ఏటా చేనేతలకు రూ.25 వేల ఆర్థిక సాయం
- 7న చీరాలలో జాతీయ చేనేత దినోత్సవం వేడుకలు
- హాజరుకానున్న సీఎం చంద్రబాబు
- చేనేత, జౌళి శాఖాధికారుల సమీక్షా సమావేశంలో మంత్రి సవిత




**(అంకుశం, అమరావతి, ఆగస్టు 3):**

అర్హులైన వారందరికీ నేతన్న సేవలో పథకం వర్తింపజేస్తామని, చేనేతలకు ఆర్థిక భరోసాతో కూడిన గౌరవప్రదమైన జీవనం అందించడమే సీఎం చంద్రబాబు లక్ష్యమని రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. నేతన్నలకు ఏటా రూ.25 వేలను ఆర్థిక సాయం అందజేసేలా నేతన్న సేవలో పథకాన్ని రూపొందించారన్నారు. ఈ నెల ఏడో తేదీన జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా ఈ పథకాన్ని శ్రీకారం చుడుతున్నామని, అయిదో తేదీలోగా అర్హులైన చేనేతలు దరఖాస్తులు చేసుకోవాలని మంత్రి సవిత కోరారు. రాష్ట్ర సచివాలయంలో అన్ని జిల్లాలకు చెందిన చేనేత, జౌళి శాఖ అసిస్టెంట్ డైరెక్టర్లతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో మంత్రి సవిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, చేనేతలకు గౌరవ ప్రదమైన జీవనం అందించడమే సీఎం చంద్రబాబునాయుడు నేతత్వంలోని కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు. రాష్ట్రంలో చేనేత రంగ అభివద్ధికి పలు అభివద్ధి కార్యక్రమాలు చేపట్టిందన్నారు. అదే సమయంలో చేనేతలకు వ్యక్తిగతంగా ఆర్థిక వద్ధి కలిగేలా పలు సంక్షేమ పథకాలను శ్రీకారం చుట్టామన్నారు. 50 ఏళ్లు నిండిన నేతలన్నకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు అందజేస్తున్నామన్నారు. ప్రతి చేనేత కుటుంబానికి లబ్ధి కలిగేలా ఉచిత విద్యుత్ పథకాన్ని అమలు చేస్తున్నామన్నారు. మగ్గం మీద నేసే నేతన్నలకు 200 యూనిట్లు, మర మగ్గం నేతన్నలకు 500 యూనిట్ల వరకూ విద్యుత్ ను ఉచితంగా అందజేస్తున్నామన్నారు. ఇవే కాకుండా త్రిఫ్ట్ ఫండ్ నిధులు, ముద్రా రుణాలను కూడా అందజేస్తున్నామని మంత్రి సవిత తెలిపారు. ఎన్నికల్లో హామీ ఇచ్చిన పథకాలతో పాటు హామీ ఇవ్వని - మిగతా2లో

## సురుటుపల్లి శ్రీ పల్లికొండేశ్వరస్వామివారిని

# దర్శించుకున్న టీటీడీ చైర్మన్ బి.ఆర్. నాయుడు దంపతులు



**అంకుశం న్యూస్ తిరుపతి ఆగస్టు 3**

తిరుపతి జిల్లా సురుటుపల్లిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ సర్వమంగళ సమేత శ్రీ పల్లికొండేశ్వరస్వామివారి ఆలయాన్ని టీటీడీ చైర్మన్ శ్రీ బి.ఆర్. నాయుడు దంపతులు సోమవారం స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ శ్రీ పద్మనాభరాజు, కార్యనిర్వహణాధికారి శ్రీమతి లత ఆధ్వర్యంలో - మిగతా2లో

# ఉరవకొండలో ఉద్రిక్తత..

## మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్, మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి అరెస్ట్

**అంకుశం న్యూస్ ఉరవకొండ ఆగస్టు 3 :**





ఉరవకొండ నియోజకవర్గంలో అధికార పార్టీ నాయకులు భూ కబ్జాలు, దౌర్జన్యాలకు పాల్పడుతున్నారంటూ వైఎస్సార్సీపీ ఆధ్వర్యంలో సోమవారం చేపట్టిన నిరసన కార్యక్రమం ఉద్రిక్తతకు దారితీసింది. ధర్నాకు అనుమతి లేదని పేర్కొన్న పోలీసులు, కార్యక్రమానికి హాజరయ్యేందుకు వస్తున్న మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్, మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి, ఉరవకొండకు బయలుదేరిన మాజీ మంత్రి శంకర్ నారాయణతో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలను అదుపులోకి తీసుకున్నారు. అరెస్టుల సందర్భంగా పోలీసులకు, వైఎస్సార్సీపీ నాయకులకు మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. శాంతియుతంగా నిరసన తెలిపే హక్కును అడ్డుకోవడం ప్రజాస్వామ్య విరుద్ధమని మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్ ఆరోపించారు. ప్రతిపక్షాల గొంతు నొక్కే విధంగా ప్రభుత్వం వ్యవహరిస్తోందని విమర్శించారు. మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి మాట్లాడుతూ, ఉరవకొండ నియోజకవర్గంలో వైఎస్సార్సీపీ నాయకులకు చెందిన భూములపై కబ్జాలకు ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. పార్టీ రాష్ట్ర నాయకుడు కొడికి గోవిందుకు చెందిన 21 ఎకరాల భూమిని ఆక్రమించే ప్రయత్నం జరుగుతోందని పేర్కొన్నారు. శాంతియుత నిరసనకు కూడా అనుమతి నిరాకరించడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని అన్నారు. అక్రమ అరెస్టులు, కేసులకు భయపడేది లేదని, ప్రజాస్వామ్యబద్ధంగానే పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. విశ్వేశ్వరరెడ్డి అరెస్టు అనంతరం వైఎస్సార్సీపీ కార్యకర్తలు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఇదిలా ఉండగా, వైఎస్సార్సీపీ, టీడీపీ, దేవాలయ భూముల పరిరక్షణ సమితి ఒకే రోజు ఆందోళనలకు అనుమతి కోరడంతో శాంతిభద్రతల దృష్ట్యా ఎలాంటి ధర్నా, నిరసన కార్యక్రమాలకు అనుమతి ఇవ్వలేదని పోలీసులు వెల్లడించారు.

## జిల్లా జైలు క్షయవ్యాధిపై అవగాహన



**బుక్కరాయసముద్రం అంకుశం న్యూస్ ఆగస్టు 3** జిల్లా జైలు నందు క్షయ వ్యాధిపై అవగాహన కార్యక్రమాన్ని వైద్యాధికారులు నిర్వహించారు.టీబిఎంబీఏ 2.0 కార్యక్రమంలో భాగంగా జిల్లా జైలు సూపరిండెంట్ శ్రీ వేణుగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఖైదీలకు క్షయ వ్యాధి లక్షణాలను నివారణా చర్యల గురించి అవగాహన కల్పించారు. ఎస్ ఎచ్ ఎక్స్ రే ద్వారా క్షయ వ్యాధి స్క్రీనింగ్ పరీక్షలు వంద మంది ఖైదీల తీశారు. ఈ ఎక్స్ రే లో తీసిన ఎక్స్ రే లను ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ ద్వారా వ్యాధి నిర్ధారణ జరిగితే వారికి మరొకసారి కఫం పరీక్ష చేసి పూర్తిస్థాయి వ్యాధి నిర్ధారణ అయిన తర్వాత వీరికి ఆరు నెలల పాటు ఉచితంగా క్షయ వ్యాధి మందులను అందిస్తామని వైద్యులు తెలిపారు. అలాగే క్షయవ్యాధిగ్రస్తులకు పౌష్టికార నిమిత్తం ప్రతినెల 1000 రూపాయలు డిబిటి ద్వారా అందించడం జరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా జైలు సిబ్బంది జైలర్ లు రఘునాథరెడ్డి, ధనుంజయ నాయుడు, డిప్యూటీ జైలర్ హరీష్, చీఫ్ హెడ్ వార్డెన్ చంద్రమోహన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ మోహన్ రావు, సూపర్వైజర్ విజయలక్ష్మి, జిల్లా క్షయ వ్యాధి నివారణ కేంద్ర సిబ్బంది పి పి ఎం కోఆర్డినేటర్ నాగమణి, ల్యాబ్ సూపర్వైజర్ శ్రీనివాసుల రెడ్డి, ట్రీట్మెంట్ సూపర్వైజర్ నిర్మల, లెప్రా జిల్లా లోని జైలుల కోఆర్డినేటర్ రాజు పి హెచ్ సి సిబ్బంది బొజ్జమ్మ, నాగేంద్రమ్మ, గౌతమి, జయంతి ఆశాలు ఈశ్వరమ్మ, అంజలి తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు అవగాహన బుక్కరాయ



**సముద్రం అంకుశం న్యూస్ ఆగస్టు 3** పంటల సాగు పైన ఎల్ నినో పరిస్థితి అంచనా కేవికే రెడ్డిపల్లి శాస్త్రవేత్తల బృందం చియ్యేడు, ఇటుకలపల్లె, మన్నిలా, కందుకూరు గ్రామాలలో ఎల్ నినో మీద అవగాహన కార్యక్రమాలు.. నిర్వహించారు. కంది పంటలో ప్రస్తుతం ఎల్ నినో కారణంగా ఉన్న బెట్ట పరిస్థితులు అధిగమించడానికి రైతులందరూ పొటాషియం నైట్రేట్ 5గ్రాములు లీటరు నీటికి చొప్పున, మూడు గ్రాముల బోరాన్ మిశ్రమాన్ని కలిపి ఒక లీటర్ నీకు చొప్పున 200 లీటర్ల గాను ఒక ఎకరానికి పిచికారి చేయవలసిందిగా తెలిపారు. ప్రస్తుతము సాగు చేసిన పంటల్లో సూచనలు ప్రస్తుతం సాగు చేసిన కంది ఆముదంలో మొక్కల సాంద్రత తక్కువ చేయించడం వలన ఎక్కువ దిగుబడి పొందవచ్చు. ఆముదం కంది పంటలలో ఎక్కువ వత్తుగా ఉన్న మొక్కలను తొలగించి వరుసలో మొక్కకు మొక్కకు మధ్య 20 సెం.మీ దూరం ఉండేలా చూసుకోవాలన్నారు. విత్తిన 30 60 రోజులకు గుంటకతో గాని, గొర్రుతో గాని అంతర కృషి చేయడం ద్వారా కలుపు నివారణతో పాటుగా నేలలో తేమను రక్షించుకోవచ్చు న న్నారు రానున్న ఆగస్టు మాసములో వర్షం వచ్చిన తర్వాత తేలికపాటి నేలల్లో జొన్న, కొర్ర , సజ్జ , పెసర , అలసంద మేత జొన్న, ఉలవలు వంటి పంటలను వేసేందుకు సిద్ధం కావాలని రైతులకు సూచించారు. రైతులందరూ వాతావరణ భీమ ప్రధానమంత్రి పంటల భీమా పథకాలలో తప్పనిసరిగా నమోదు చేసుకునేలా విస్తృత ప్రచారం నిర్వహించి, నీటి పొదుపు: నీటి వినియోగంలో జాగ్రత్త వహించాలి. భూమిలో తేమ ఆరిపోకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి అని మండల వ్యవసాయ అధికారి ఆంజనేయులు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆచార్య ఎన్ జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం డీన్ ఆఫ్ స్టూడెంట్ అఫ్ఫైర్స్, డాక్టర్ సంపత్ కుమార్, డాక్టర్ నారాయణ స్వామి, కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు డాక్టర్ సుధా రాణి, డాక్టర్ కిషోర్, కాలేజ్ సిబ్బంది డాక్టర్ సుస్మిత, డాక్టర్ కవిత ఆయా గ్రామాల రైతు సేవ కేంద్రం సిబ్బంది జయచంద్ర, భరత్, లిఖిత, మల్లిఖార్జున పాల్గొన్నారు.

## చట్టబద్ధమైన న్యాయం జరిగేలా చర్యలు తీసుకోండి

**జిల్లా ఎస్పీ పి.జగదీష్**

**జిల్లా పోలీస్ కార్యాలయంలో ్రా+=ా నిర్వహణ... 102 పిటీషన్లు స్వీకరణ**



**అంకుశం క్రైమ్ న్యూస్ అనంతపురం ఆగస్టు 3** చట్ట పరిధిలో న్యాయబద్ధమైన పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా పోలీస్ శాఖ నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక వచ్చే ప్రతి ఫిర్యాదును వెంటనే పరిష్కారం చూపాలని అనంతపురం జిల్లా ఎస్పీ పి జగదీష్ పోలీస్ అధికారులకు ఆదేశించారు ప్రజా సమస్యల పరిష్కారంలో వేగాన్ని పెంచి, ప్రతి ఫిర్యాదుకు చట్టబద్ధమైన న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటున్నామని జిల్లా ఎస్పీ పి. జగదీష్ ఖూా గారు తెలిపారు. జిల్లా ప్రజలకు పారదర్శకమైన, ప్రజలకు చేరువయ్యే ఫ్రెండ్లీ పోలీసింగ్‌ను అందించడమే తమ ముఖ్య లక్ష్యమని పేర్కొన్నారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక' కార్యక్రమంలో ఆయన పాల్గొని, ప్రజల నుంచి స్వయంగా 102 వినతులు స్వీకరించారు. ?ఈ సందర్భంగా ఎస్పీ జగదీష్ మాట్లాడుతూ... బాధితుల నుంచి వచ్చిన ప్రతి పిటిషన్‌నూ బాధ్యతాయుతంగా విచారించాలని అధికారులను ఆదేశించారు. ఆన్‌లైన్ ద్వారా ఫిర్యాదులను వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్లకు పంపి, నిర్దేశిత గడువులోగా విచారణ పూర్తి చేయాలన్నారు. ?పిటీషనర్లకు సమాచారం : ఫిర్యాదుపై విచారణ పూర్తయిన తర్వాత సంబంధిత పిటిషనర్‌కు తప్పనిసరిగా సమాచారం అందించి, వారి సంతృప్తిని నిర్ధారించుకోవాలి.

**చట్ట పరిధిలో శాశ్వత పరిష్కారం**

సమస్యలు మళ్లీ పునరావృతం కాకుండా చట్ట పరిధిలో శాశ్వత పరిష్కారం చూపించేలా అధికారులు దృష్టి సారించాలి.?ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టేలా పోలీస్ సిబ్బంది సేవాభావంతో పనిచేయాలని ఎస్పీ సూచించారు. కాగా, ఎస్పీ కార్యాలయానికి వచ్చిన బాధితులకు దరఖాస్తుల నమోదులో సిబ్బంది పూర్తి సహాయ సహకారాలు అందించారు. జిల్లా ఎస్పీ జగదీష్ తోతో పాటు అదనపు ఎస్పీ ఎం.నాగభూషణం పిటీషనర్ల నుండీ పిటీషన్లు స్వీకరించారు.

## ప్రతి అర్జీని సకాలంలో పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్**



**అంకుశం న్యూస్ పుట్టపర్తి,ఆగస్టు,3:** ప్రజల సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ప్రజల నుంచి అందిన ప్రతి అర్జీని బాధ్యతాయుతంగా పరిశీలించి నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్ అధికారులను ఆదేశించారు. సోమవారం పుట్టపర్తి రైల్వే స్టేషన్ సమీపంలోని రెవెన్యూ భవన్‌లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (్రా+=ా) కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల వినతులను కలెక్టర్ స్వీకరించి సంబంధిత శాఖల అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులు, వినతులను నిర్లక్ష్యం చేయకుండా సత్వరమే పరిశీలించి అర్హత మేరకు పరిష్కరించాలని సూచించారు. ప్రభుత్వ సేవలను ప్రజలకు మరింత చేరువ చేయడంలో అధికారులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు ప్రభుత్వం అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోందని, వాటి ఫలాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో నేడు మొత్తం 317 అర్జీలు రాగా వాటిపై తగు చర్య తీసుకొని పరిష్కరించు నిమిత్తం సంబంధిత శాఖల అధికారులకు కలెక్టర్ ఎండార్స్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎం. మౌర్య భరద్వాజ్, డీఆర్ఓ కొండయ్య,ఎస్‌డిసి విజయ కుమారి, పుట్టపర్తి ఆర్డీఓ సువర్ణ, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## 7వ తేదీ నుంచి 'నేతన్న సేవలో'.. పథకం అమలు

-మొదటిపేజీ తరువాయి

పథకాలను సీఎం చంద్రబాబునాయుడు అమలు చేస్తున్నారని మంత్రి సవిత తెలిపారు. చేనేతలకు ఏటా రూ.25 వేల ఆర్థిక సాయం అందజేసేలా నేతన్న సేవలో పథకానికి సీఎం చంద్రబాబు శ్రీకారం చుడుతున్నారు. ఈ నెల ఏడో తేదీన జాతీయ దినోత్సవం సందర్భంగా ఈ పథకాన్ని ప్రారంభిస్తున్నామన్నారు. ఈ పథకం ద్వారా అర్హులైన ప్రతి చేనేతకూ ఏడాదికి రూ.25 వేలు అందించనున్నామన్నారు. చేనేత వత్తిదారులకు ప్రభుత్వ పరంగా అండాలనే ఉద్దేశంతో నూతన పథకానికి శ్రీకారం చుడుతున్నారన్నారు. చేనేత కుటుంబాలు గౌరవప్రదమైన జీవనం సాగించడమే సీఎం చంద్రబాబు లక్ష్యమని మంత్రి సవిత తెలిపారు. ఈ నెల ఏడో తేదీన చీరాలలో జాతీయ చేనేత దినోత్సవ వేడుకలు నిర్వహించనున్నట్లు మంత్రి సవిత తెలిపారు. ఆనాటి వేడుకలకు సీఎం చంద్రబాబునాయుడు ముఖ్య అతిథిగా హాజరుకానున్నారన్నారు. అదే రోజు నేతన్న సేవలో పథకానికి ఆయన శ్రీకారం చుడతారన్నారు. అన్ని జిల్లా కేంద్రాల్లోనూ జాతీయ చేనేత దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలని ఆదేశించారు. ర్యాలీలు, చేనేత వస్త్రాల వినియోగంపై ప్ల కార్డులు కూడా ప్రదర్శించాలని మంత్రి సవిత స్పష్టంచేశారు. ఈ కార్యక్రమంలో చేనేత, జౌళి శాఖ కమిషనర్ రేఖారాణి, అన్ని జిల్లాల ఏడీలు , ఆప్కో అధికారులు పాల్గొన్నారు.

## ఆసుపత్రుల్లో ఆక్సిజన్ వినియోగంపై లెక్కలు తేల్చండి

-మొదటిపేజీ తరువాయి

దీనిపై లోతుగా పరిశీలించి కొనుగోలు వ్యయాన్ని తగ్గించే దిశగా అవకాశాలను పరిశీలించాలని మంత్రి ఆదేశించారు. ఈ పరిశీలనకు అనంతపురం బోధనాసుపత్రి (సూపర్ స్పెషాలిటీతో సహా), గుంటూరు, విజయవాడ, విశాఖపట్నం బోధనాసుపత్రులతోపాటు రెండు జిల్లా, రెండు ఏరియా ఆసుపత్రులను ఎంపిక చేశారు. ఆరోగ్య పథకాల అమలుకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందాన్ని కుదుర్చుకున్న 'పాత్' సంస్థ ఈ అధ్యయనాన్ని చేపడుతుంది.కోవిడ్--19 నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వ సాయంతో డీఎంఈ పరిధిలో 62 ఆసుపత్రుల్లో, సెకండరీ హెల్త్ పరిధిలో 100 (మొత్తం 162 ) పీఎసీ ప్లాంట్లను ఏర్పాటుచేశారు. ఈ సమీక్షా సమావేశంలో వైద్య ఆరోగ్య శాఖ కార్యదర్శి వీరపాండియన్, డీఎంఈ డాక్టర్ విష్ణువర్ధన్, ఏడీఎంఈ డాక్టర్ రాధికారెడ్డి, డీఎంఈ జాయింట్ డైరెక్టర్ గణపతిరావు, డీఎస్‌ఎచ్ జాయింట్ కమిషనర్ డాక్టర్ సుజాత, పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## సురుటుపల్లి శ్రీ పల్లికొండేశ్వరస్వామివారిని దర్శించుకున్న టీటీడీ చైర్మన్ బి.ఆర్. నాయుడు దంపతులు

-మొదటిపేజీ తరువాయి

మంగళవాయిద్యాలు, పూర్ణకుంభంతో చైర్మన్ దంపతులకు ఘన స్వాగతం పలికారు.అనంతరం చైర్మన్ దంపతులు శ్రీ సర్వమంగళ సమేత శ్రీ పల్లికొండేశ్వరస్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, లోకక్షేమం, సనాతన ధర్మ పరిరక్షణ కోసం ప్రార్థనలు చేశారు.అంతకుముందు ఆలయ ప్రాంగణంలోని శ్రీ విఘ్నేశ్వరస్వామి, శ్రీ వాల్మీకేశ్వరస్వామి, శ్రీ మరగతాంబిక అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక ప్రార్థనలు చేశారు.తదనంతరం శ్రీ ప్రదోష నంది మండపం వద్ద ఆలయ సంప్రదాయాల ప్రకారం వేదపండితులు వేదమంత్రోచ్ఛారణల మధ్య చైర్మన్ దంపతులకు ఆశీర్వచనం అందజేశారు. ఈ కార్యక్రమంలో టీటీడీ బోర్డు సభ్యులు నరేష్, శాంతారాం, పలువురు అధికారులు పాల్గొన్నారు.

## 20 లక్షల మార్క్ దాటిన 'ఇంటింటికీ తెలుగు దేశం -2026'...




తెలుగుదేశం పార్టీ (టీడీపీ) ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన "ఇంటింటికీ తెలుగుదేశం -- 2026, 2 ఏళ్ల నమ్మకం, అభివృద్ధి--సంక్షేమం" కార్యక్రమం కీలక మైలురాయిని చేరుకుంది. పార్టీ అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా ప్రభుత్వ విజయాలను ప్రజలకు వివరించే లక్ష్యంతో ప్రారంభించిన ఈ కార్యక్రమం ద్వారా ఇప్పటివరకు 20 లక్షలకు పైగా కుటుంబాలను నేరుగా కలిసినట్లు టీడీపీ ప్రకటించింది. ఎనిమిది రోజులుగా కొనసాగుతున్న ఈ కార్యక్రమంలో భాగంగా సోమవారం ఒక్కరోజే రాష్ట్రవ్యాప్తంగా 3 లక్షలకు పైగా ఇళ్లను టీడీపీ శ్రేణులు సందర్శించాయి. దీంతో ఈ కార్యక్రమం ద్వారా చేరిన మొత్తం ఇళ్ల సంఖ్య 20.61 లక్షలకు చేరినట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేయడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. సోమవారం రాష్ట్రవ్యాప్తంగా మంత్రులు, ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్‌ఛార్జ్‌లు, ప్రజాప్రతినిధులతో పాటు అన్ని స్థాయిల నాయకులు, కార్యకర్తలు ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఇంటింటికీ వెళ్లి, ప్రభుత్వ రెండేళ్ల పాలనలో జరిగిన అభివృద్ధి, అమలవుతున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమం 20 లక్షల ఇళ్ల మార్క్‌ను దాటడంపై టీడీపీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి నారా లోకేశ్ హర్షం వ్యక్తం చేశారు. క్షేత్రస్థాయిలో ప్రజల నుంచి అపూర్వ ఆదరణ లభిస్తోందని, ఇది కార్యక్రమంపై ఉన్న విశ్వాసానికి నిదర్శనమని ఆయన అన్నారు. ఈ మైలురాయిని అధిగమించడంలో కీలక పాత్ర పోషించిన పార్టీ నాయకులు, కార్యకర్తలను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ప్రభుత్వ పాలనపై ప్రజల అభిప్రాయాలను తెలుసుకుంటూ ముందుకు సాగుతున్నట్లు పార్టీ వర్గాలు పేర్కొన్నాయి.

## హైదరాబాద్ పూజిత ఎన్ క్లేవ్ కాలనీ ఎన్నికలు అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా, అనశీతుల, రేపాల.





**అంకుశం న్యూస్ హైదరాబాద్ఆగస్ట్.3:** హైదరాబాద్ మహా నగరంలోని అతిపెద్ద కాలనీలో ఒకటైన బాచు పల్లి మున్సిపాలిటీ నిజాంపేట్. రాజీవ్ గాంధీ నగర్ లోని పూజిత ఎన్ క్లేవ్ కాలనీకి పోటా పోటీగా ప్రశాంతంగా ఆదివారం ఎన్నికలు జరిగాయి. ఫలితాలు వెలువడిన అనంతరం కాలనీలోని అపార్ట్ మెంట్ లో విజయోత్సవ వేడుకలు జరిగాయి. ఐదుగురు సభ్యులతో కూడిన కమిటీ నిర్వహించిన ఎన్నికల్లో అధ్యక్షునిగా అనశీతుల విద్యాసాగర్, ఉపాధ్యక్షులుగా పుట్టూరి శ్రీనివాసరెడ్డి , బొడ్డు నాగరాజు ప్రధాన కార్యదర్శిగా రేపాల శ్రీనివాసరావు చౌదరి సంయుక్త కార్యదర్శులుగా కాటే పల్లి హరిబాబు, వేగుళ్ల మణి అశ్విని జ్యోతి కోశాధికారిగా ఎల్ కె నాయుడు సంయుక్త కోశాధికారిగా కంభం నాగార్జున పి ఆర్ ఓ గా ఎం నరసింహారెడ్డి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా కాలనీ వాసి సీనియర్ జర్నలిస్ట్ నిమ్మరాజు చలపతిరావు నూతన కార్యవర్గాన్ని అభినందిస్తూ మరింత మెరుగైన మౌలిక సదుపాయాల కల్పనలో శ్రద్ధ వహించాలని కోరారు

## హరిత ఫౌండేషన్ సేవలు ప్రసంశ నీయం

**-మై వాయిస్ ఫ్రోగ్రామ్ లో జిల్లా విద్యాశాఖ అధికారి**



**పోరుమామిళ్ల /కాశినాయన, ఆగస్ట్ 03(అంకుశం పత్రిక):** కాశినాయన మండలంలోని నరసాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో... పాఠశాల ప్రధానోపాధ్యాయులు పోలిరెడ్డి, హరిత ఫౌండేషన్ ఫ్రోగ్రామ్ డైరెక్టర్ విజయలక్ష్మి, జిల్లా కో -ఆర్డినేటర్ పరిమళజ్యోతి ఆధ్వర్యంలో మై వాయిస్ ఫ్రోగ్రామ్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా కడప జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ ప్రశాంతి, కాశినాయన మండల ఎంఈఓలు మహమ్మద్ షఫీ,నిర్మల లు హాజరయి మాట్లాడుతూ... అమెరికాలో ఉంటున్న ప్రముఖ సంఘ సేవకులు డాక్టర్ పణికుమార్ స్థాపించిన హరిత ఫౌండేషన్ ప్రభుత్వ విద్యా రంగానికి, సమాజ శ్రేయస్సుకు చేస్తున్న సేవలు ఎంతో విలువైనవని కొనియాడారు. పర్యావరణాన్ని పెంపొందించే క్రమంలో మొక్కలు నాటడం,ప్రజల ఆరోగ్యాన్ని మెరుగుపరచడం కోసం కృషి చేయడం, విద్యార్థులలో శాస్త్రీయ విజ్ఞానం నైతిక విలువలు క్రమశిక్షణ పెంపొందించడం లాంటి తదితర బృహత్తర సేవాకార్యక్రమాలు చేయడం అభినందనీయం అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వకృత్వపు పోటీలు నిర్వహించి నగదు బహుమతులను ముఖ్య అతిథుల చేతులమీదుగా అందచేశారు. ప్రథమ, ద్వితీయ స్థానంలో నిలిచిన రెడ్డికొట్టాల జెడ్పిహెచ్ పాఠశాల విద్యార్థినీలు రషీదకు 5 వేల రూపాయలు, వహీదాకు 3వేల రూపాయలు అందచేశారు. మూడవ స్థానంలో నిలిచిన గొంటువారిపల్లె జెడ్పిహెచ్ఎస్ విద్యార్థిని షర్మిలకు 2 వేల రూపాయలను అందచేశారు. పాల్గొన్న విద్యార్థులందరికీ మెమెంటోలు, మోటివేషనల్ పుస్తకాలు, సర్టిఫికెట్స్, నోట్ బుక్స్ అందించారు. మండల ఉత్తమ ఉపాధ్యాయురాలు వరికుంట్ల కేజీబీవీ పాలెం మెర్సిరాణి ని సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కమలానంద భారతి స్వామికి గంగరాజు శర్మచే పాదపూజా మహోత్సవం



**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ ఆగస్టు 03:** అనపర్తి బుల్లయ్య గారి తోట శ్రీనగర్ కాలనీ లో గన్నవరానికి చెందిన శ్రీ భువనేశ్వరి పీఠాధిపతి కమలానంద భారతి స్వామి వారికి ప్రముఖ ఆడిటర్ మారేళ్ళ గంగరాజు శర్మ కుటుంబ సభ్యులచే స్వామివారికి వేద పండితుల వేదమంత్రోత్సవముల నడుమ పాద పూజా కార్యక్రమం నిర్వహించారు. భారతీస్వామీజీ ద్వారపూడి గ్రామంలో నిర్వహిస్తున్న బ్రహ్మ యజ్ఞం పురోహిత స్మార్త పరీక్షలు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సందర్భంగా గంగరాజు శర్మ మర్యాదపూర్వకంగా స్వామీజీని కలిసి అనపర్తి మా గృహానికి ఆతిథ్యానికి రావాల్సిందిగా కోరినారు. సోమవారం స్వామీజీ అనపర్తి వచ్చి భక్తులను ఉద్దేశించి అనుగ్రహ భాషణం చేశారు. ఆధ్యాత్మిక సంస్థల ప్రతినిధులు అందరూ స్వామీజీని కలిసి ఆశీస్సులు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ యామిజల నరసింహమూర్తి సనాతన ధర్మ పరిరక్షణ సమితి వ్యవస్థాపన అధ్యక్షులు రెడ్డి సురేష్ శర్మ గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘ అధ్యక్షుడు గరిగిపాటి సూర్యనారాయణ మూర్తి జివిల్ రవిశంకర్ లింగం ఫణి శివాలయ అర్చకులు బాదంపూడికామేష్ రెడ్డి సతీష్ తదితరులు స్వామీజీకి స్వాగతం పలికారు.

# విజయవాడ ఈఎస్ఐ ఆసుపత్రిని 300 పడకల టెర్షియరీ కేర్ ఆసుపత్రిగా అప్‌గ్రేడ్ చేయాలి

**లోక్‌సభలో నియమం--377 కింద విజయవాడ ఈఎస్ఐ ఆసుపత్రి అభివృద్ధి అంశాన్ని ప్రస్తావించిన ఎంపీ కేశినేని శివనాథ్**



**అంకుశం ప్రతినిధి విజయవాడ ఆగస్టు** విజయవాడ గుణదాలలో ఉన్న ఉద్యోగుల రాష్ట్ర బీమా (ఈఎస్ఐ) ఆసుపత్రిని 300 పడకల టెర్షియరీ కేర్ ఆసుపత్రిగా ఉన్నతీకరించడంతో పాటు అదే ప్రాంగణంలో ఈఎస్ఐసీ వైద్య కళాశాల (జూ×జ వీవఎఖ్మ్రీ జశీశ్రీశ్రీవస్త్రవ) ఏర్పాటు చేయాలని విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని) కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు సోమవారం లోక్‌సభలో నియమం--377 కింద ప్రత్యేక అంశంగా ప్రతిపాదించారు

ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ, 1968లో స్థాపించబడిన విజయవాడ గుణదాల ఈఎస్ఐ ఆసుపత్రి దాదాపు ఆరు దశాబ్దాలుగా పారిశ్రామిక కార్మికులు, ఉద్యోగుల రాష్ట్ర బీమా పథకం లబ్ధిదారులు మరియు వారి కుటుంబాలకు నాణ్యమైన వైద్య సేవలు అందిస్తోందన్నారు. ప్రస్తుతం ఈ ఆసుపత్రిలో 110 పడకలు మాత్రమే ఉండగా, మధ్య ఆంధ్రప్రదేశ్‌లోని ఎనిమిది జిల్లాలకు చెందిన సుమారు 2.88 లక్షల మంది బీమాదారులు, దాదాపు 10 లక్షల మంది ఆధారిత కుటుంబ సభ్యులు ఈ ఆసుపత్రి సేవలపై ఆధారపడుతున్నారని తెలిపారు.

**లబ్ధిదారుల సంఖ్య పెరిగినా ఆసుపత్రి సామర్థ్యం పెరగలేదు**

గత కొన్నేళ్లుగా ఈఎస్ఐ లబ్ధిదారుల సంఖ్య గణనీయంగా పెరిగినప్పటికీ ఆసుపత్రి సామర్థ్యం మాత్రం అదే స్థాయిలో కొనసాగుతోందని ఎంపీ పేర్కొన్నారు. అవసరమైన సూపర్ స్పెషాలిటీ సేవలు అందుబాటులో లేకపోవడంతో అనేక మంది రోగులను ప్రైవేట్ ఆసుపత్రులకు రిఫర్ చేయాల్సి వస్తోందని, దీనివల్ల కార్మిక కుటుంబాలపై అదనపు ఆర్థిక భారం పడటంతో పాటు చికిత్సలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని వివరించారు.

**25 ఎకరాల ఖాళీ స్థలం విస్తరణకు అనుకూలం**

విజయవాడ ఈఎస్ఐ ఆసుపత్రి ప్రాంగణంలో దాదాపు 25 ఎకరాల ఖాళీ స్థలం అందుబాటులో ఉందని, అదనపు భూసేకరణ అవసరం లేకుండానే ఆసుపత్రిని విస్తరించే అవకాశం ఉందని ఎంపీ కేశినేని శివనాథ్ తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఆధునిక వైద్య సదుపాయాలతో కూడిన టెర్షియరీ కేర్ ఆసుపత్రిని నిర్మించాలని కేంద్రాన్ని కోరారు.

**కార్మిక సంక్షేమానికి కేంద్రం సానుకూలంగా స్పందించాలని విజ్ఞప్తి**

పారిశ్రామిక కార్మికుల సంక్షేమం, నాణ్యమైన ఆరోగ్య సేవల విస్తరణ, వైద్య విద్య అభివృద్ధి లక్ష్యాలతో చేసిన ఈ ప్రతిపాదనపై కేంద్ర ప్రభుత్వం మరియు ఉద్యోగుల రాష్ట్ర బీమా సంస్థ సానుకూలంగా స్పందించి, విజయవాడ ఈఎస్ఐ ఆసుపత్రి అభివృద్ధికి అవసరమైన చర్యలు వేగవంతం చేయాలని ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) కోరారు. ఈ ప్రాజెక్టు అమలుతో మధ్య ఆంధ్రప్రదేశ్‌లోని లక్షలాది కార్మిక కుటుంబాలకు మెరుగైన వైద్య సేవలు అందేలా చేయడంతో పాటు, ప్రాంతీయ ఆరోగ్య మౌలిక సదుపాయాలు మరింత బలోపేతం అవుతాయని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.

# సబ్సిడీ ధరలకే నాణ్యమైన బియ్యం పంపిణీ

**కొత్తచెరువులో ప్రత్యేక విక్రయ కేంద్రాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్ ఎ. శ్యాంప్రసాద్, జాయింట్ కలెక్టర్ ఎం. మౌర్య భరద్వాజ్, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి**

**ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపు**

**అంకుశం న్యూస్ పుట్టపర్తిఆగస్టు,3:** శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తి నియోజకవర్గంలోనికొత్తచెరువు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక బియ్యం విక్రయ కేంద్రాన్ని సోమవారం ఉదయం జిల్లా కలెక్టర్ ఎ. శ్యాంప్రసాద్, జిల్లా జాయింట్ కలెక్టర్ఎం. మౌర్య భరద్వాజ్, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, జిల్లా పౌరసరఫరాల అధికారి మరియు స్థానిక తహసిల్దార్‌లతో కలిసి లాంఛనంగా ప్రారంభించారు.

బహిరంగ మార్కెట్‌లో నిత్యావసర సరుకైన బియ్యం ధరలను అదుపులో ఉంచేందుకు మరియు సామాన్య ప్రజలపై ఆర్థిక భారం పడకుండా చూసేందుకు శ్రీ సత్యసాయి జిల్లా యంత్రాంగం ప్రత్యేక చర్యలు చేపట్టింది.ఇందులో భాగంగా జిల్లా వ్యాప్తంగా 15 ముఖ్య మండలాల్లో 15 ప్రత్యేక బియ్యం విక్రయ కేంద్రాలను ఈరోజు (ఆగస్టు 03) అధికారికంగా అందుబాటులోకి తీసుకువచ్చారు.

మార్కెట్ వ్యాపారుల కృత్రిమ కొరత, ధరల పెరుగుదలను అరికట్టేందుకు ప్రభుత్వం నాణ్యమైన బియ్యాన్ని నిర్ణీత రాయితీ ధరలకు సరఫరా చేస్తోందని అధికారులు తెలిపారు.

సూపర్‌ఫైన్ రకం స్టీమ్ రైస్ (ధీరు): కిలో రూ. 52/-

ముడిబియ్యం (ధీరు): కిలో రూ. 50/- ప్రజలందరికీ అందుబాటులో ఉండేలా చర్యలు.



ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ మాట్లాడుతూ. బహిరంగ మార్కెట్‌లో బియ్యం ధరలు సాధారణ స్థితికి వచ్చేవరకు ఈ ప్రత్యేక విక్రయ కేంద్రాలు నిరంతరం పనిచేస్తాయని స్పష్టం చేశారు. నాణ్యతలో ఎలాంటి రాజీ లేకుండా ప్రజలకు సబ్సిడీ ధరలకే బియ్యం అందించడమే ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. జిల్లాలోని ప్రజలందరూ దళారులను నమ్మకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈ ప్రత్యేక కేంద్రాల ద్వారా బియ్యాన్ని కొనుగోలు చేసి సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# పకడ్బందీగా టెట్ పరీక్షలు నిర్వహించాలి...

## జిల్లా జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్

**అంకుశం న్యూస్అనంతపురం, ఆగస్టు 3:** జిల్లా వ్యాప్తంగా ఈనెల 5 నుండి 16 వరకు జరిగే ఎ .పి .టెట్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించే విధంగాఆయాశాఖల అధికారులు చర్యలు తీసుకోవాలనిజిల్లాజాయింట్ కలెక్టర్ సి .విష్ణు చరణ్ ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ లోని రెవెన్యూ సమావేశ భవన్ లో ఆంధ్రప్రదేశ్ టెట్ పరీక్షల నిర్వహణపై ఇంచార్జ్ డిఇఓ శ్రీనివాసరావు తో కలిసి సంబంధితశాఖ అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించి పలుసూచనలు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా 18191 మందిదాకాఅభ్యర్థులు,128 స్క్రైబ్స్ ఈ టెట్ పరీక్షలకు హాజరవుతున్నారని మొదటి షిఫ్ట్ ఉదయం 9 నుంచి 12 గంటల వరకు అలాగే రెండవ షిఫ్ట్ మధ్యాహ్నం 2.30 గంటల నుండి 5 గంటల సమయం వరకు టెట్ కంప్యూటర్ బేస్డ్ విధానంలో టెస్ట్ పరీక్షలు 11 రోజులపాటు ఉంటాయనిపేర్కొన్నారు. పరీక్షల్లో పాల్గొనే అభ్యర్థులు ప్రభుత్వ నిబంధనలను కచ్చితంగా పాటించాలని తెలిపారు. మరి ముఖ్యంగా నిర్దేశించిన సమయంలోగా అభ్యర్థులు



తప్పనిసరిగా తమ హాల్ టికెట్లను వెంట తీసుకొని పరీక్ష కేంద్రాలకు హాజరుకావాల్సిందిగా సూచించారు. ఆర్టీసీ సంస్థ వారి ద్వారా అవసరమైన మేరకు ఆయా ప్రాంతాలకు సంబంధించి బస్సుల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఇందులో6మందిడిపార్ట్మెంట్ ఆఫీసర్లను, ఫ్లయింగ్ స్క్వాడ్ ను నియమిం చినట్లు తెలిపారు. జిల్లాలోని ఆరు కేంద్రాలు అయినబుక్కరాయసముద్రం మండలం రోటరీ పురం వద్దనున్న శ్రీనివాస రామా నుజన్ కళాశాల, గుత్తి గేట్స్, అనంతపురం పి వి కే కే రుద్రంపేట, తాడిపత్రి సి.వి రామన్, నేషనల్ కౌన్సిల్ చర్చ్ సోషల్ యాక్షన్ ప్రసన్నా యపల్లి, ఎస్ కే యువద్దఉన్నఅనంత లక్ష్మీకళాశాలలో కంప్యూట ర్ ఆధారితపరీక్షలుజరుగు తాయన్నారు. ముఖ్యంగా పరీక్షసమయంలో నిరంతర విద్యుత్ సరఫరా త్రాగునీటి వసతి వైద్య శిబిరం పారిశుద్ధ్య పనులను చేపట్టాలని ఆదేశించారు. పోలీసు శాఖ ఆధ్వర్యంలో పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాల నిసూచించారు. అలాగే వైద్య ఆరోగ్య పర సిబ్బంది ఏర్పాటు, వికలాంగ అభ్యర్థులకు తగిన సౌకర్యాలు ఏర్పాటు, తదితర చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఏఎస్పీ అడ్మిన్ నాగభూషణం , డి ఆర్ ఓ మాలోల, ఇంచార్జ్ శ్రీనివాసరావు , ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ ఇ శేషాద్రి, డిఐపిఆర్ఓ బాలకొండయ్య, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. వెంకటేశ్వర్లు డిపిఓ నాగరాజు నాయుడు పలు శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆగస్టు 30న "చేయూత" ఉచిత కృత్రిమ చేతుల పంపిణీ

**జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్,**

**అంకుశం ప్రతినిధిఅనంతపురం ,ఆగస్టు 3:** ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, అనంతపురము జిల్లా శాఖ మరియు రోటరీ క్లబ్, అనంతపురం సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 30వ తేదీన నిర్వహించనున్న"చేయూత" ఉచిత ఫంక్షనల్ ప్రోస్తెటిక్ హ్యాండ్ (పని చేయగలిగే కృత్రిమ చేయి) పంపిణీ కార్యక్రమానికి సంబంధించినకరపత్రికలను గౌరవ జిల్లా కలెక్టర్ మరియు జిల్లా మేజిస్ట్రేట్ ఓ. ఆనంద్ జిల్లా జాయింట్ కలెక్టర్ సి విష్ణు చరణ్ తో జిల్లా కలెక్టరేట్ లోని రెవెన్యూ భవన్ సమావేశ మందిరంలో సోమవారం ఉదయం ఆవిష్కరించారు. సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార (గ్రీవెన్స్) కార్యక్రమంలో ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,రాయలసీమ ప్రాంతంలోని ఆరు జిల్లాలకు చెందిన మోచేతి కింది భాగంలో చేయి కోల్పోయిన విభిన్న ప్రతిభావంతులకు రోటరీ క్లబ్ మరియు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో




ఉచితంగా ఫంక్షనల్ ప్రోస్తెటిక్ హ్యాండ్స్ అందజేయనున్నట్లు తెలిపారు. అర్హులైన వారు ముందస్తుగా తమ వివరాలను చేయూత కాల్ సెంటర్ -- 8866306969 నందు నమోదు చేసుకుని, ఆగస్టు 30న నిర్వహించే కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. అదేవిధంగా, ఈ కార్యక్రమంపై విస్తృత ప్రచారం కల్పించేలా సంబంధిత జిల్లా శాఖల అధికారులు తమ పరిధిలోని కార్యాలయాలు, సంస్థలు మరియు క్షేత్రస్థాయి సిబ్బందికి తక్షణమే సర్క్యులర్లు జారీ చేసి, అర్హులైన లబ్ధిదారులకు సమాచారం చేరేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ మాలోల ,జిల్లా విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీమతి అర్చన , రోటరీ క్లబ్ అధ్యక్షులు కేశవరెడ్డి గారు, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు డా. కె. లక్ష్మీనారాయణ ,సుంకర రమేష్ ,బిసతి భారత్ గారు, దాసరి భరత్ కుమార్ వివిధ శాఖల జిల్లా అధికారులు మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## మధ్యవర్తిత్వంతో వివాదాలకు త్వరిత పరిష్కారం చేసుకోవాలి

**'మీడియేషన్ ఫర్ నేషన్'లో జడ్జి ఐ. ప్రవీణ్ కుమార్ పిలుపు**




**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ ఆగస్టు 03:** 'మీడియేషన్ ఫర్ నేషన్' కార్యక్రమంలో భాగంగా ఆలమూరు కోర్టు ఆవరణలో సోమవారం న్యాయ అవగాహన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలమూరు జూనియర్ సివిల్ జడ్జి ఐ. ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ..రాజీ ద్వారా పరిష్కరించుకునే అవకాశం ఉన్న కేసులను మధ్యవర్తిత్వం (మీడియేషన్) ద్వారా ముగించుకోవాలని సూచించారు. మధ్యవర్తిత్వం ద్వారా కేసులు పరిష్కారమైతే కక్షిదారులకు సమయం, డబ్బు ఆదా అవుతుందని, అలాగే ఇరువర్గాల మధ్య శాశ్వత విభేదాలు, కక్షలు తగ్గి పరస్పర అవగాహన పెరుగుతుందని తెలిపారు. న్యాయస్థానాలపై భారం తగ్గించడంతో పాటు ప్రజలకు త్వరితగతిన న్యాయం అందించడంలో మీడియేషన్ కీలక పాత్ర పోషిస్తుందని వివరించారు. ఈ కార్యక్రమంలో ఆలమూరు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్.కే. షరీఫ్, న్యాయవాదులు బి. మహేశ్వరరావు, ఎస్.సి. సత్యనారాయణ, సి. హెచ్. సతీష్ పాల్గొన్నారు. మధ్యవర్తిత్వం వల్ల కలిగే ప్రయోజనాలపై న్యాయవాదులు ప్రజలకు అవగాహన కల్పించారు.

## తాగునీటి బోర్లను తీసుకోవాలని చూస్తున్నారు కాపాడండి

**గ్రామస్తులు తహసిల్దార్ కు వినతి**



**బుక్కరాయసముద్రం అంకుశం న్యూస్ ఆగస్టు 3** సెంట్రల్ యూనివర్సిటీ అధికారులు జంతులూరు ఎస్సీ కాలనీకి వచ్చే తాగునీటి రెండు బోర్లు తీసుకోవాలని సెంట్రల్ యూనివర్సిటీ అధికారులు చూస్తున్నారని న్యాయం చేయండి సార్ అంటూ తాహసిల్దార్ కార్యాలయం వద్ద జంతులూరు గ్రామస్తులు ధర్నా చేశారు. విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి బోర్లు గ్రామస్తులకే చెందేలా న్యాయం చేస్తామని తాహసిల్దార్ శ్రీధర్ మూర్తి, ఎంపీడీవో సాల్మన్ రాజు హామీ ఇచ్చారు. దీంతో గ్రామస్తులు ధర్నా విరమించారు.

## అయ్యప్ప స్వామి ఆలయ నిర్మాణానికి లక్ష రూపాయలు విరాళంగా అందజేసిన డా.బత్తల హరిప్రసాద్



**అంకుశం న్యూస్,కదిరి,ఆగస్టు:3:** కదిరి నియోజకవర్గం, నంబలపూలకుంటమండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయ నిర్మాణానికి వైసీపీ స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యులు,రాయదుర్గం నియోజకవర్గ పరిశీలకులు డా. బత్తల హరిప్రసాద్ తన వంతు సహాయంగా రూ.1,00,000/- లక్ష రూపాయలు భారీ విరాళంగా అందజేశారు.ఎన్.పి కుంట జగదీశ్వర్ ఆలయ నిర్మాణం గురించి తెలియజేయగానే వెంటనే స్పందించి,గుడి కమిటీ సభ్యులకు నగదును అందజేశారు.ఈ కార్యక్రమంలో తోపిరెడ్డి జగదీశ్వర్ రెడ్డి,రామిరెడ్డి,గురుస్వామి రఘునాథ్, డా.నరసింహారెడ్డి, యశ్వంత్ శెట్టి,బత్తల వెంకట చలపతి తదితరులు పాల్గొన్నారు.డా. బత్తల హరి ప్రసాద్ కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసిన ఆలయ కమిటీ సభ్యులు.

## కూటమి ప్రభుత్వంలో చదువుతోపాటు క్రీడలను ప్రాధాన్యత-ఎమ్మెల్యే నల్లమిల్లి



**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ ఆగస్టు 03:** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత క్రీడలను ప్రోత్సహించడం అనేది చాలా ఆనందించదగ్గ విషయమని,క్రీడలు మానసిక ఉల్లాసానికి, శారీరక దారుఢ్యాని కి దోహదపడతాయని అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. సోమవారం అనపర్తి శ్రీ రామారెడ్డి జిల్లా పరిషత్ హైస్కూల్లో అమరావతి చాంపియన్షిప్ 2026, అండర్-17, అండర్ 23 స్పోర్ట్స్ మీట్ ఎమ్మెల్యే నల్లమిల్లి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత చదువుతోపాటు క్రీడలను ప్రధాన అంశంగా చేర్చడం జరిగిందని తెలిపారు. క్రీడలను ప్రోత్సహించే దిశగా కూటమి ప్రభుత్వం ముందుకు వెళుతుందని విద్యార్థులు క్రీడల్లో కూడా రాణించేందుకు తల్లిదండ్రులు ప్రోత్సహించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ మండ రామకృష్ణారెడ్డి, తహసిల్దార్ అనిల్ కుమార్,అనపర్తి మండల టిడిపి అధ్యక్షులు కొవ్వూరి శ్రీనివాసరెడ్డి(దత్తుడు శ్రీను), సిరసపల్లి నాగేశ్వరరావు, ఏఎంసీ చైర్మన్ జుత్తుక సూర్యకుమారి,నియోజకవర్గ టిడిపి మహిళా అధ్యక్షురాలు పోతంశెట్టి సుభాషిణి, కర్రి వెంకట రామారెడ్డి,కర్రి శేషారత్నం తదితరులు పాల్గొన్నారు.

# కష్టంలో ఉన్న పేద కుటుంబానికి నేనున్నానంటూ భరోసా ఇచ్చిన మంత్రి సుభాష్





**మానవత్వం చాటుకున్న చాటుకున్న మంత్రి సుభాష్**
**ఆరు నెలలు ఇంటి అద్దె నుంచి కొత్త ఇల్లు నిర్మాణం వరకు పూర్తి బాధ్యత తీసుకున్న మంత్రి**
**రూ.10 వేల తక్షణ ఆర్థిక సాయం... నిత్యావసరాలకూ ఏర్పాట్లు**

**కోనసీమ జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ ఆగస్టు 03:** మనుషుల్లో మానవత్వం ఇంకా సజీవంగానే ఉందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ మరోసారి తన ఆచరణతో నిరూపించారు. సోషల్ మీడియా వేదికగా ప్రసారమైన ఒక యూట్యూబ్ కథనంలో దయనీయ పరిస్థితుల్లో జీవిస్తున్న ఓ నిరుపేద కుటుంబాన్ని చూసిన మంత్రి సుభాష్ ఏమాత్రం ఆలస్యం చేయకుండా స్వయంగా వారి ఇంటికి చేరుకుని, ఆ కుటుంబానికి అండగా నిలిచారు. ఇటీవల భర్తను కోల్పోయి ముగ్గురు చిన్నారులతో దిక్కుతోచని పరిస్థితిలో జీవిస్తున్న ఆ మహిళకు కేవలం ఓదార్పు చెప్పడానికే పరిమితం కాకుండా, ఆమె జీవితంలో కొత్త ఆశలు నింపేలా కీలక నిర్ణయాలు తీసుకున్నారు. "మీకు నేనున్నాను... ఏ కష్టం వచ్చినా అండగా ఉంటా అంటూ అభయం ఇచ్చిన మంత్రి, ఆ కుటుంబానికి మానసిక ధైర్యాన్ని అందించారు. చిన్నపాటి వర్షానికే కారిపోయే పూరి గుడిసెలో నివసిస్తున్న కుటుంబాన్ని వెంటనే సురక్షితమైన పక్కా అద్దె ఇంటికి తరలించాలని ఆదేశించారు. ఆ ఇంటి అద్దెను ఆరు నెలల పాటు తానే భరిస్తానని, అదే సమయంలో ఆరు నెలల్లో ఆ కుటుంబానికి శాశ్వతంగా నివసించేందుకు మంచి షెడ్‌తో కూడిన ఇంటిని నిర్మించి అందిస్తానని హామీ ఇచ్చారు. అంతేకాకుండా కుటుంబ అవసరాల కోసం అక్కడికక్కడే రూ.10,000 ఆర్థిక సహాయం అందజేసి తన విశాల హృదయాన్ని చాటుకున్నారు. మంత్రి అభిమానుల సహకారంతో ఆరు నెలల పాటు నిత్యావసర సరుకులు అందేలా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. చదువుకున్న సుమిత్రకు తగిన ఉద్యోగం లేదా ఉపాధి అవకాశం కల్పించే దిశగా కూడా చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇవ్వడంతో ఆ కుటుంబంలో కొత్త ఆశలు చిగురించాయి.

# డీఎస్సీ అక్రమాలపై అనంతపురంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించిన అనంత వెంకటరామిరెడ్డి...







**అంకుశం న్యూస్, అనంతపురం, ఆగస్టు : 3** డీఎస్సీ--2025 నియామకాల్లో జరిగిన అక్రమాలకు బాధ్యతవహిస్తూ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రాజీనామా చేయాలని వైఎస్ఆర్‌సీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం వైసీపీ జిల్లా కార్యాలయంలో అనంత వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో డీఎస్సీ నియామకాల్లో అక్రమాలపై అనంతపురం అర్బన్ నియోజకవర్గ స్థాయి రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. వైసీపీ నాయకులు, విశ్రాంత ఉపాధ్యాయులు, కుల సంఘాల నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు నాయకత్వంఓ తెలుగుదేశం, జనసేన, బీజేపీ లు జతకట్టి ఎన్నికల సమయంలో సూపర్ సిక్స్ తో పాటు అనేక హామీలను గుప్పించారని గుర్తు చేశారు. యువతకు ఏటా జాబ్ క్యాలెండర్ ద్వారా ఉద్యోగాలు భర్తీ చేస్తూ ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామంటూ హామీ ఇచ్చారని తెలిపారు. లేనిపక్షంలో ప్రతి నెలా రూ.3 వేలు నిరుద్యోగ భృతి ఇస్తామన్నారని గుర్తు చేశారు. కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత మెగా డీఎస్సి పేరుతో పరీక్షలు నిర్వహించి, ఉద్యోగ నియామకాల్లో అవకతవకలకు పాల్పడి అనర్హులకు ఉద్యోగ అవకాశాలు కల్పించారని విమర్శించారు. తమకు కావాల్సి వారి కోసమే జీవోలను సృష్టించి ఉద్యోగ అవకాశాలు కల్పించారన్నారు. తక్షణం రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ వెంటనే రాజీనామా చేయాలని, ఆయన రాజీనామా చేయని పక్షంలో మంత్రివర్గం నుండి వెంటనే బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా డీఎస్సి అవకతవకలపై సీబీఐ విచారణ చేపట్టాలన్నారు. ఎన్నికల సమయంలో యువతకు చెప్పిన హామీ మేరకు నిరుద్యోగులకు నెలకు రూ.3 వేలు నిరుద్యోగభృతి ఇవ్వాలన్నారు. విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు వెంటనే చెల్లించాలన్నారు. కూటమి ప్రభుత్వం విద్యార్థులు, యువతకు చేస్తున్న అన్యాయాలను ఖండిస్తూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఈ నెల 6,7,8,9 వ తేదీల్లో ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో రిలే నిరాహారదీక్షలతో పాటు ఈ నెల 10వ తేదీన ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో నిరసన ర్యాలీ నిర్వహించనున్నట్లు తెలిపారు. విద్యార్థులకు, యువతకు, నిరుద్యోగులకు మద్దతుగా వైయస్సార్ సీపీ చేపట్టబోతున్న రిలే నిరాహారదీక్షలు, నిరసన ర్యాలీకి పార్టీ శ్రేణులతో పాటు మేధావులు, విద్యావంతులతో పాటు పెద్ద ఎత్తున యువతీయువకులు, విద్యార్థులు, రాజకీయాలకు అతీతంగా పాల్గొనాలని మాజీ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి పిలుపునిచ్చారు.

## డీఎస్సీ నియామకాలలో అవకతవకలను నిరసిస్తూ సత్యసాయి జిల్లా వైయస్సార్ సిపి అధ్యక్షురాలు ఉషశ్రీ చరణ్ ఆధ్వర్యంలో పెనుకొండ నియోజకవర్గంలో భారీ బైక్ ర్యాలీ, నిరసన




**అంకుశం న్యూస్,పెనుకొండ,ఆగస్టు:3:** పెనుకొండ నియోజకవర్గం పరిగి మండల కేంద్రంలో డీఎస్సీ నియామకాలలో చోటు చేసుకున్న అవకతవకలను నిరసిస్తూ,నిరుద్యోగ యువతకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం,పార్టీ నాయకులు,కార్యకర్తల ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ,టౌన్ హాల్ మీటింగ్ కార్యక్రమం నిర్వహించారు.శ్రీమతి ఉషశ్రీ చరణ్ మాట్లాడుతూ డీఎస్సీ నియామకాలలో నెలకొన్న పరిస్థితులు లక్షలాది మంది నిరుద్యోగ యువత భవిష్యత్తును ప్రశ్నార్థకంగా మార్చాయని అన్నారు.ఉద్యోగాల కోసం ఎన్నో సంవత్సరాలుగా కష్టపడి సిద్ధమైన అభ్యర్థులకు న్యాయం చేయాల్సిన ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తోందని విమర్శించారు.డీఎస్సీ ఎంపిక ప్రక్రియలో పారదర్శకత పూర్తిగా లోపించిందని,అభ్యర్థులు వ్యక్తం చేస్తున్న సందేహాలు,అభ్యంతరాలకు ప్రభుత్వం ఇప్పటి వరకు స్పష్టమైన సమాధానం ఇవ్వలేకపోయిందని ఆరోపించారు.వెంటనే స్వతంత్ర,నిష్పాక్షిక విచారణ నిర్వహించి అర్హులైన ప్రతి అభ్యర్థికి పూర్తి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.ఎన్నికల సమయంలో విద్యార్థులు,నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని మండిపడ్డారు.ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను సమర్థవంతంగా అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని,ఎన్నికల హామీలో ప్రకటించిన నిరుద్యోగ భృతి అమలుపై ఇప్పటికీ స్పష్టత లేదని అన్నారు.విద్యార్థుల సంక్షేమానికి సంబంధించిన అనేక పథకాలు నిలిచిపోయాయని,యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు.విద్యార్థులు,నిరుద్యోగ యువత సమస్యలను పరిష్కరించకుండా ప్రభుత్వం నిరంకుశ వైఖరితో వ్యవహరిస్తోందని ఆరోపిస్తూ,ఈ పరిస్థితికి రాజకీయ,పరిపాలనా బాధ్యత వహిస్తూ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.డీఎస్సీ నియామకాలలో జరిగిన అవకతవకలపై సమగ్ర విచారణ నిర్వహించి,అర్హులైన ప్రతి అభ్యర్థికి న్యాయం జరిగే వరకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నిరుద్యోగ యువతకు అండగా పోరాటం కొనసాగిస్తుందని శ్రీమతి ఉషశ్రీ చరణ్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సీపీ నాయకులు, కార్యకర్తలు,భారీ ఎత్తున పాల్గొన్నారు.

## డీఎస్సీ అక్రమాల పై వెంటనే సీబీఐ విచారణ జరిపించాలని

**మాజీమంత్రి డాక్టర్ సాకే శైలజానాథ్ డిమాండ్ చేశారు ...**



**అంకుశం న్యూస్, అనంతపురం, ఆగస్టు : 3** శింగనమల మండల కేంద్రంలోని శ్రీ వాసవి కళ్యాణ మండపంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ శింగనమల నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ సాకే శైలజనాథ్ ఆధ్వర్యంలో డీఎస్సీ అక్రమాలపై టౌన్ హాల్ సమావేశం నిర్వహించబడింది. ఈ సందర్భంగా శైలజనాథ్ మాట్లాడుతూ, డీఎస్సీ నియామకాలలో జరిగినట్లు ఆరోపణలు వస్తున్న అక్రమాలపై ప్రభుత్వం వెంటనే సీబీఐ విచారణకు ఆదేశాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం తప్పు చేయకపోతే విచారణకు ఎందుకు భయపడుతోందని ప్రశ్నించారు. అలాగే నైతిక బాధ్యత వహిస్తూ విద్యాశాఖ మంత్రి లోకేష్ వెంటనే రాజీనామా చేయాలని, పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయాలని, ఎన్నికల హామీ ప్రకారం ప్రతి నిరుద్యోగికి నెలకు ?3,000 రూపాయలు నిరుద్యోగ భృతి అమలు చేయాలని డిమాండ్ చేశారు.

**మా ప్రధాన డిమాండ్లు:**

డీఎస్సీ అక్రమాలపై వెంటనే సీబీఐ విచారణ
విద్యాశాఖ మంత్రి లోకేష్ రాజీనామా
ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల తక్షణ విడుదల
ప్రతి నిరుద్యోగికి నెలకు ?3,000 నిరుద్యోగ భృతి అమలు.

ఈ కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ శింగనమల నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ సాకే శైలజనాథ్ రాష్ట్ర కార్యదర్శి నార్పల సత్యనారాయణ రెడ్డి , రాష్ట్ర రైతు విభాగం కార్యదర్శి వంశి గోకుల్ రెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు, నిరుద్యోగ యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ మానం వెంకటేశ్వరరావు వర్ధంతి కార్యక్రమంలో ఘనంగా నివాళులర్పించిన దారపనేని



**కనిగిరి ఆగస్టు 3 అంకుశం న్యూస్** కనిగిరి నియోజకవర్గం పామూరు మండలం తూర్పు కోడిగుడ్లపాడు మాజీ సర్పంచ్ మానం వెంకటేశ్వరరావు మొదటి వర్ధంతి కార్యక్రమం తూర్పు కోడిగుడ్లపాడు గ్రామపంచాయతీ పరిధిలోని జంగాలపల్లి గ్రామంలో ధర్మపత్ని శ్రీమతి రత్నమ్మ, కుమారులు బాజీ, విజయకృష్ణ, నాని, నాగేంద్ర ఘనంగా నిర్వహించారు. ఈ వర్ధంతి కార్యక్రమంలో కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ పాల్గొని మానం వెంకటేశ్వరరావుకు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా దారపనేని మాట్లాడుతూ సౌమ్యుడు, స్నేహశీలి, అజాతశత్రువు మానం వెంకటేశ్వరరావు తూర్పు కోడిగుడ్లపాడు గ్రామపంచాయతీలో సర్పంచ్ గా విశిష్ట సేవలు అందించి, వ్యాపార రీత్యా విజయవాడలో నివాసం ఉంటూ విజయవాడ సూపర్ బజార్ చైర్మన్ గా ఎన్నికై సూపర్ బజార్ కి ప్రత్యేక గుర్తింపు తెచ్చిన వ్యక్తిగా తూర్పు కోడిగుడ్లపాడు గ్రామానికి ఆదర్శంగా నిలిచారని దారపనేని చంద్రశేఖర్ కొనియాడారు. సోదరుని కుమారులు మానం కిషోర్, బాలకృష్ణ, మానం కిరణ్, నాగేంద్ర, నాగేశ్వరరావు, బొడ్డు సుధాకర్ అండ్ బ్రదర్స్, మానం శివ, నాని, మక్కా నాగరాజు, మానం కొండల్, విజయవాడ రాణి గారి తోట విద్యాసంస్థల అధినేతలు వెంగల్ రెడ్డి, వెంకట్ రెడ్డి, నుచ్చు పొద ఫిషర్ మెన్ కమిటి మాజీ అధ్యక్షులు కౌలూరి ఖాజా రహమతుల్లా, తిరివీధీ చంద్ర, మానం వెంకటస్వామి, విజయవాడ మిత్రబృందం, శ్రేయోభిలాషులు, మానం వారి కుటుంబ సభ్యులు ఘనంగా నివాళులు అర్పించిన వారిలో ఉన్నారు.

## రైతు కుటుంబానికి అండగా ఉంటాను ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్



**అంకుశం న్యూస్,కదిరి,ఆగస్టు:3:** సత్యసాయి జిల్లా, నంబులపూలకుంట మండలం,గౌకనపల్లి గ్రామానికి చెందిన రైతు వేంకటేష్ అప్పుల భారం, వరుస పంట నష్టాలతో మనోవేదనకు గురై ఆత్మహత్య చేసుకున్న విషయం తెలిసి కదిరి నియోజకవర్గ ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు.విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కదిరి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి చేరుకుని మృతుడి పార్థివదేహాన్ని సందర్శించి,కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.బాధిత కుటుంబానికి ప్రభుత్వం నుంచి అందాల్సిన సహాయాన్ని త్వరితగతిన అందేలా చర్యలు తీసుకుంటానని,అన్ని విధాలా అండగా ఉంటానని హామీ ఇచ్చారు.

## ఇంటింటికి కరపత్రాలు కూటమీ ప్రభుత్వ విజయాలు వివరించిన తెలుగుదేశం నాయకులు



**అంకుశం న్యూస్,నల్లమాడ,ఆగస్టు:3** :సత్యసాయి జిల్లా,పుట్టపర్తి నియోజకవర్గం,నల్లమాడ మండలం,బాసం వారి పల్లిలో టిడిపి నాయకుల ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో "మన ఇల్లు -- మన భవిష్యత్ -- మన టీడీపీ" డోర్ టు డోర్ కార్యక్రమం నిర్వహించారు.నల్లమాడ మండల కేంద్రం సత్యసాయి రోడ్ 45 కుటుంబాలను,బాసంవారి పల్లిలో 45 కుటుంబాలను టిడిపి నాయకులు, కార్యకర్తలు ప్రజలను కలిసి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు.ఈ సందర్భంగా పలువురు స్థానికులు రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై సానుకూల అభిప్రాయం వ్యక్తం చేసినట్లు నాయకులు తెలిపారు.పుట్టపర్తి ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి మాజీ మంత్రి,పల్లె రఘునాథరెడ్డి గారీ నాయకత్వంలో అభివృద్ధి కార్యక్రమాలు,సేవా కార్యక్రమాలు కొనసాగుతున్నాయని వారు పేర్కొన్నారు.కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమం,మౌలిక సదుపాయాల కల్పన,గ్రామాభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తోందని నాయకులు అన్నారు.ప్రజలతో నేరుగా మమేకమై ప్రభుత్వ కార్యక్రమాలను ఇంటింటికీ చేర్చడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని వివరించారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ బుట్టి నాగభూషణం నాయుడు,సలాం ఖాన్,కోట్లో మంజూ రెడ్డి,బాసం విష్ణువర్ధన్ రెడ్డి,సురేందర్ రెడ్డి,శ్రీనివాసులు, రఘునాథ రెడ్డి, సర్వేర్ గంగాద్రి, రజనీష్,ఏ ఎల్ నరసింహులు, రహీం, వెంకటరమణ, గంగరాజు, లక్ష్మీనారాయణ, రామచంద్ర, ఆదినారాయణ తదితర టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎల్ నినో ప్రభావం పై ర్యాలీ



**బుక్కరాయ సముద్రం అంకుశం న్యూస్ ఆగస్టు 3** ఎల్ నీనో ప్రభావం పై శాస్త్రవేత్తలు ర్యాలీ నిర్వహించారు. ఎల్ నినో నుంచి బయటపడడానికి రైతులు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి ఏఏ పంటలు సాగు చేయాలని విషయంపై ఆచార్య ఎన్జీ యూనివర్సిటీ డీన్ డాక్టర్ సంపత్ కుమార్, రేకులకుంట వ్యవసాయ పరిశోధన కేంద్రం రెడ్డిపల్లి కె.వికె ఆధ్వర్యంలో ఉమ్మడిగా బుక్కరాయసముద్రంలో ర్యాలీ మానవహారం నిర్వహించి రైతులకు అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు విజయ శంకర్ బాబు మల్లీశ్వరి నటరాజ్ నారాయణస్వామి, సీఐ సుబ్బారాయుడు ఎస్సై ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.